క్లుప్తంగా

మరుగుదొడ్ల నిర్మాణం సామాజిక బాధ్యత

యద్దనపూడి: మరుగుదొడ్ల నిర్మాణం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఉప సర్పంచ్ చెరుకూరి వేణు అన్నారు. మండలంలోని గన్నవరంలో అసిస్ట్ ఇండియా స్వచ్ఛంద సేవాసంస్థ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో గ్రామంలో మరుగుదొడ్లు లేని ఇళ్ల గురించి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మొత్తం 78 మంది కుటుంబాలకు మరుగుదొడ్లు అవసరమని నిర్ధారించారు. త్వరలో గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్యదర్శి ప్రభాకర్‌రావు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి

చీరాల టౌన్: గర్భిణులు విధిగా వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల, సలహాలు పాటిస్తే ప్రసవాలు సాధారణంగా జరగడంతో పాటు తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని ఈపూరుపాలెం పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. బుధవారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గ్రామంలోని గర్భిణులకు పీహెచ్‌సీలో వైద్య పరీక్షలను చేశారు. శ్రీదేవి మాట్లాడుతు గర్భిణులు 20 రోజులకు ఒకసారి విధిగా వైద్యుల వద్ద సేవలు పొందాలన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు పాలు, గుడ్లు, ఆకుకూరలు, బెల్లం విధిగా రోజువారీ ఆహారంలో ఉండాలన్నారు. 21 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

విహారయాత్రలతో వినోదం

దగ్గుబాడు (కారంచేడు): చిన్నారుల కోసం విహార యాత్ర ప్రారంభించామని హెచ్‌ఎం మల్లిఖార్జునరావు అన్నారు. బుధవారం దగ్గుబాడు అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులతో పల్నాడు జిల్లా కోటప్పకొండ దివ్య దర్శనంతో పాటు, పార్కులను సందర్శించనున్నట్లు తెలిపారు. అక్కడకు తీసుకెళ్ళడానికి ఒక ప్రత్యేక వాహనం సిద్ధం చేసుకొని వెళ్తున్నామన్నారు.

పీడీ యాక్టు నమోదు

మార్టూరు: మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన జడా లక్ష్మీనారాయణపై పీడీ యాక్టు నమోదు చేసినట్లు బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం తెలిపారు. నిందితుడు లక్ష్మీనారాయణపై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో గంజాయి అక్రమ రవాణా కేసుతో పాటు వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఇదే తరహా కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. లక్ష్మీనారాయణను బుధవారం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

క్రేన్ లారీ తగిలి తెగిన కరెంటు వైర్లు

చీరాల: క్రేన్ లారీకి 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి వైర్లు తెగి రోడ్డుపై పడిన సంఘటన పట్టణంలోని నెహ్రూ కూరగాయల మార్కెట్ వద్ద బుధవారం జరిగింది. లారీపై క్రేన్‌ను తరలిస్తుండగా క్రేన్ పైభాగంలో విద్యుత్ వైర్లు తగలడంతో తెగిపడ్డాయి. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేశారు.

ఘనంగా మహిళా దినోత్సవం



చీరాల:అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌లో..



కొప్పరపాడులో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రియదర్శిని



అద్దంకి: మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్

చీరాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ పి.ఏసయ్య మాట్లాడారు. నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, విద్యాపరంగా సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం ఆటలపోటీలను నిర్వహించి బహుమతులు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సునీత, శేషారత్నం, జ్యోతి, సీఎంఎం రాణి తదితరులు పాల్గొన్నారు. అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌లో ప్రకాశం జిల్లా వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బేబిరాణి ఆధ్వర్యంలో సిబ్బందిని ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించారు. ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ మానస, ప్రీతి, హాస్పిటల్ డాక్టర్ వి.అమృతపాణి, ఎండి భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల అర్బన్: స్థానిక రోటరీ క్లబ్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గురు మహిళలను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ మంజుల, దోబెరా గరల్స్ హాస్టల్ ఇన్‌చార్జి మల్లీశ్వరి, హాస్పిటల్ ఆయా నిర్మలను సత్కరించారు. ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు సుభాషిణి, నళిని, లలితకుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపోలోని ఎంప్లాయిస్ యూనియన్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య మనోవికాస కేంద్రంలో బాలబాలికలకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు.మహిళా మండలిలోని టీఐ ప్రాజెక్టులో మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతిని సత్కరించారు. పీఎం శ్రీనివాసరెడ్డి, పీడీ ఏఎస్‌ఎం అరుణజ్యోతి, మహిళా మండలి సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపేటలోని నారాయణ స్కూల్‌లో కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సాయిపావని, అకడమిక్ డీన్ శ్రీకృష్ణమూర్తి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీరాల టౌన్: పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజంలో వివక్షత లేకుండా ఉంటుందని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు మహిళా దినోత్సవం మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని వృద్ధి సాధించాలన్నారు. డీటీ సురేష్, వీఆర్వోలు, కార్యాలయం సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అలానే బుర్లవారిపాలెంలోని వైఎస్సార్‌కేపీ స్త్రీశక్తి భవన్‌లో ఏపీఎం సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయినీలు, వీఓఏలు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

కారంచేడు: సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్రను వేసుకుంటూ, మంచి గుర్తింపును తెచ్చుకుంటున్నారని కారంచేడు మెడికల్ ఆఫీసర్ కె. జెస్సీరాణి అన్నారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. అభివృద్ధి చెందుతున్న మహిళలు నేడు బలవంతపు పోకడలను నిరోధించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మేదరమెట్ల: మహిళలు అన్ని రంగాల్లో ఉండాలని, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే తన చుట్టూ ఉన్న సమాజం ముందుకు పోతుందని మేదరమెట్ల సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో హెల్ప్ టీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బాల్యవివాహాలను ఎవరూ ప్రోత్సహించవద్దని ప్రోగ్రాం మేనేజర్ శోభారాణి సూచించారు. కృష్ణవేణి, రాధమ్మ, కరుణ శిరీష, బీవీ సాగర్, ఖాజావలి పాల్గొన్నారు.

మార్టూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని డేగరమూడిలో బుధవారం వేడుకలు నిర్వహించారు. మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం గ్రామంలోని బాలింతలు, గర్భిణులు, విద్యార్థినులకు, పౌష్టికాహార ఆవశ్యకత గురించి అవగాహన కల్పించి పండ్లు పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షుడు కొప్రపాటి ఖాజారావు, ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

సమాన హక్కులతోనే మహిళా సాధికారిత

బల్లికురవ: స్త్రీ పురుషులకు సమాన హక్కులతోనే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని అద్దంకి కోర్టు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు బాబునాయక్, ఎస్. ప్రియదర్శిని అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొప్పరపాడులో అద్దంకి కోర్టు వారిచే న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ కుటుంబమే తొలి సంస్కరణాలయమని ఆడ, మగ వివక్షతను కుటుంబం నుంచే రూపుమాపాలన్నారు. ప్రతి శనివారం అద్దంకి కోర్టు పరిధిలో మహిళలకు ఉచిత న్యాయ సమాయం అందిస్తున్నామని అర్జీలు ఇవ్వవచ్చని చెప్పారు. ఏపీపీ కుసుమలత, న్యాయవాదులు గృహలక్ష్మి, కోటేశ్వరరావు, జబ్బార్, సర్పంచ్ బండారు వెంకాయమ్మ, సచివాలయ మహిళా సరంక్షణ కార్యదర్శి కె. ప్రవల్లిక, బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై పీ. బాలకృష్ణ గ్రామ పంచాయితీ సెక్రటరీ కేవీ అనిల్‌కుమార్, వీఆర్‌వో వై. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: చైతన్య మహిళ మండలి ఆధ్వర్యంలో స్థానిక బధిరులు ఆశ్రమ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ మహిళా అధికారులను సన్మానించారు. చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు పూనూరి ఆరోగ్యం, మదర్ థెరెస్సా అధ్యక్షురాలు, కొమ్ము సులోచన, ప్రిన్సిపల్ సురేంద్ర, వీఆర్‌వో బాషా, సురేంద్ర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అద్దంకిలోని 16 వవార్డు కౌన్సిలర్ మేడగం రమణ గోపాల్ రెడ్డిని అద్దంకి విశ్వబ్రాహ్మణ సంఘనాయకులు సత్కరించారు. చెన్నుపల్లి శ్రీనివాసచారి, సాంబశివరావు, పొన్నపల్లి బ్రహ్మానందం, వీరయ్య, చెన్నుపల్లి గౌతమ్‌బ్రహ్మేశ్వర్, పోలిరెడ్డి, రమణా రెడ్డి పాల్గొన్నారు.

చినగంజాం: సమాజంలో మహిళ పాత్ర ప్రాముఖ్యమైనదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్. విజయభాస్కర్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కుర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు ప్రసంగించారు. పలు క్రీడల్లో విజేతలకు బహుమతులు అందించారు. అలాగే మండల వైఎస్సార్ కేపీ కార్యాలయంలో ఏపీఎం అంజిబాబు ఆధ్వర్యంలో మండలి సమాఖ్య అధ్యక్షురాలు టి. సునీల, కోశాధికారి కె. ఉధియమ్మ తదితరులను సత్కరించారు.

వేటపాలెం: రామన్నపేటలోని శాంతి నికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేటపాలెం, చీరాల జెడ్పీటీసీ సభ్యులు బండ్ల తిరుమలదేవి, తిరుపతి గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ లెక్చరర్ ఇంద్రాని, విశ్రాంత హెచ్‌ఎం తోట సుజాత, యారాసు శారధ, మల్లెం అంజమ్మ, మాజీ ఎంపీటీసీ టీ మాధవి పెరిశట్ల పద్మజను సన్మానించారు. హెచ్‌ఎం దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బులసల ఆదిలక్ష్మి, రామలక్ష్మి, పింజ ప్రసన్న, గుత్తి రాధాదేవి, పర్వత రెడ్డి రేణుక, బండ్ల విజయ పాల్గొన్నారు.

అద్దంకి: చదువుతో మహిళలు ఉన్నతి శిఖరాలకు చేరుకోవచ్చని హైకోర్టు న్యాయవాది రజని అన్నారు. బాలయోగి గురుకుల బాలికల కళాశాల అండ్ పాఠశాలలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ గాయత్రి అధ్యక్షత సంబరాలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

చీరాల రూరల్ : ఎంతటి సమస్యలనైనా సరే మహిళలు ధైర్యంగా ఎదుర్కొని ముందుకుసాగి విజయం సాధించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. శుభవాణి అన్నారు. బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు ఎ. సతీష్ రెడ్డి, వినీల, స్నేహ పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని స్పిన్నింగ్ మిల్లు ఎండీ శ్రీనివాస్ అన్నారు. స్థానిక రోటరీ క్లబ్ భవనం నందు శ్రీ మాతా మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నార్నె అన్నపూర్ణ, చింతల రామాంజమ్మలను, శ్రీ మాతా సేవా సంఘం అధ్యక్షురాలు ఇంటూరి రమణమ్మ ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా సన్మానించారు. వందన,విజేత, ప్రమీల, స్పిన్నింగ్ మిల్లు ఎండీ శ్రీనివాస్, కొల్లూరి నాయుడమ్మ, మాగులూరి సాంబయ్య, జెట్టి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. శ్రీ మాతా మహిళా సేవా సంఘం భవన నిర్మాణానికి తమ వంతు విరాళం అందిస్తామని ప్రకటించారు.

నర్సులకు దుస్తుల పంపిణీ

పర్చూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పర్చూరు ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న నర్సులకు పై కోటులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, సీనియర్ అడ్వకేట్ రావి సత్యనారాయణ, డాక్టర్ ఎస్. గురుమహేశ్వరరెడ్డి, డాక్టర్ బీజే సునీత, డాక్టర్ ఈ సింధు, హెడ్ నర్సు జె. రత్నకుమారి, పంబి సదానందరెడ్డి, కోట శ్రీనివాసరావు, కోమటి అంజిబాబు, గడిపాటి శ్రీనివాసరావు, అశోక్, వెంకన్న, భద్రం పాల్గొన్నారు.



మార్టూరు: : డేగరమూడిలో మహిళా దినోత్సవం



చీరాల: తహసీల్దార్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్, మహిళా ఉద్యోగులు



చీరాల: మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం



చీరాల మహిళా మండలిలో మాజీ మంత్రి లక్ష్మీపద్మావతిని సత్కరిస్తున్న దృశ్యం



చినగంజాం: మండల సమాఖ్య సభ్యులను సన్మానిస్తున్న వైఎస్సార్ కేపీ సిబ్బంది



వేటపాలెం: జెడ్పీటీసీ తిరుమలాదేవిని సన్మానిస్తున్న మహిళా మండలి సభ్యులు



అద్దంకి: హైకోర్టు న్యాయవాది రజనిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శుభవాణి



ఇంకొల్లు : మహిళలను సన్మానిస్తున్న మాతా సేవా సంఘం సభ్యులు



పర్చూరు: నర్సులకు కోటులు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం



వేటపాలెం: పట్టభద్రుల మహిళా ఓటర్‌కి కరపత్రం ఇస్తున్న వెంకటేష్



బల్లికురవలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

బల్లికురవ: ఉమ్మడి ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల పట్టభద్రుల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం బల్లికురవ సమీపంలోని ఈర్లకొండ వద్ద సదస్సు నిర్వహించారు. పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, టి. నరేష్, షేక్ శ్రీనువలి, సొసైటిల అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు

వేటపాలెం: పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని చీరాల నియోజవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచించారు. దేశాయిపేటలో ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, మంతు, కర్ణప్రసాద్, చల్లా మోహన్ రావు, కర్ణలక్ష్మారావు, బోడ్డు సుబ్బారావు, హాలీ, బట్ట శ్రీను, బట్ట సుబ్బారావు, అశోక్, కీర్త వెంకటరావు, బత్తుల అనిల్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు అన్నారు. బాచిన కృష్ణ చైతన్య ఆదేశాల మేరకు కలవకూరు, వేలమూరిపాడు, వెంకటాపురం, ధేనువకొండ, విప్పర్లవారిపాలెం, కొంగపాడులో పర్యటించారు. ఇస్తర్ల వెంకట్రావు, గ్రామ సర్పంచ్ తన్నీరు సుబ్బారావు, మల్లిఖార్జునరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పి. ఆదిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

యద్దనపూడి: పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ, ఎంపీపీ పులగం రజనీ కోరారు. పూనూరులో ప్రచారం నిర్వహించారు. ధూళిపాళ్ల వేణు, సర్పంచ్ మేకా సుధాకర్, ఎంపీటీసీలు వంకాయలపాటి సునీత, గొట్టిపాటి సతీష్, పాలెపోగు రాంబాబు, దుగ్గినేని కోటేశ్వరావు, పఠాన్ అయూబ్‌ఖాన్, దరువూరి వీరయ్య, వంకాయలపాటి సుబ్బారావు, మేకా అక్కయ్య, బేతపూడి అంజియ్య, సుగుణరావు, గోరంట్ల సాంబయ్య, మువ్వల రాంబాబు, కోటి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

పర్చూరు: పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కుర్రప్పాలెంలో ప్రచారం నిర్వహించారు. కాకర్లమూడి చిన్నయ్య, వనుకూరి బ్రహ్మరెడ్డి, పోలూరి శివారెడ్డి, జడ నాగరాజు, లంబు వెంకటరావు,వనుకూరి శ్రీనివాస రెడ్డి, భవనం రాజగోపాల్ రెడ్డి, జూపూడి కళ్యాణ్, నూకతోటి నాగేశ్వరరావు, ప్రత్తిపాటి బాలశౌరి రెడ్డి, వల్లభరెడ్డి నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.

చీరాల: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను ఎగెలిపించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం రామకృష్ణాపురంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, మించాల సాంబశివరావు, కంపా అరుణ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చినగంజాం: పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఆమంచి వెంకట సుబ్బారావు, పాదర్తి ప్రకాష్, ఎస్. సుబ్బారెడ్డి, ఏ. శ్రీరామకృష్ణ, మహ్మద్ షా, పల్లపోలు లక్ష్మీనారాయణ, సుభాని, మేడికొండ సునీల్, దానియేలు, ఆరిఫ్, సూర్యనారాయణరెడ్డి, అమరా శ్రీనివాసరావు, మార్కాపురం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అద్దంకి: ఓటు అడుగుతున్న నాయకులు



పూనూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



పర్చూరు: కుర్రప్పాలెంలో ..



చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

26న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామంలో బొడ్డురాయి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 26వ తేదీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మారుముడి మారుతీ విక్టర్ ప్రసాద్, ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్, బాచిన కృష్ణచైతన్య శాప్‌నెట్ చైర్మన్, వైవీ భద్రారెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్, బల్లి రవిచంద్ర ఆక్టోపస్ ఎస్పీ, రావూరి సదానందరావు, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ కమర్షియల్ టాక్స్ పాల్గొంటారని తెలిపారు.

ఇసుక తరలిస్తున్న 9 టైరు బండ్లు స్వాధీనం

చీరాల: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 9 టైరు బండ్లను బుధవారం రెవెన్యూ అధికారులు పట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు తెలిపిన వివరాల మేరకు.. బోయినవారిపాలెంలో అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్న 9 టైరు బండ్లు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించామన్నారు. వాసు అనేవ్యక్తి అక్రమంగా ఇసుకను అమ్మకాలు చేస్తున్నాడనే సమాచారంతో కేసు నమోదు చేయించినట్లు తెలిపారు.

అభ్యర్థుల విజయానికి కృషి



కారంచేడులో పట్ట భద్రుల ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు



కారంచేడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

కారంచేడు: పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. కారంచేడులో జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు సుబ్బరాయుడు, నూతలపాటి జోనేష్, షేక్ మీరావలీ, తేళ్ళ చింపిరమ్మ, పాదర్తి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించాలని ఇంకొల్లు వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. ఆమంచి కృష్ణమోహన్ ఆదేశాల మేరకు బుధవారం పట్ట భద్రుల ఓటర్లను అభ్యర్థించారు. బండారు ప్రభాకరరావు, జకరయ్య, పాలూరు రాంబాబు, కంకట రాంబాబు, కంకట వెంకన్న, నీలకంఠం రాఘవరావు, ఉప్పాల శ్రీనివాసరావు, అల్లంశెట్టి సుబ్బారావు, మర్రెడ్డి శ్రీనివాసరావు, శివరాజు శివకృష్ణ, రామదాసు బుల్లిబ్బాయి, బ్రహ్మానందం, అట్లూరి ప్రభుదాసు, తన్నీరు శ్రీనివాసరావు, కంకట కృష్ణారావు, బడుగు సతీష్, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులతో ఏపీకి బంగారు భవిత



పర్చూరులో విజయోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్



పర్చూరులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

పర్చూరు: విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు దేశవిదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావటంతో రాష్ట్రానికి బంగారు భవిష్యత్ రానుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు విజయోత్సవ సభను బుధవారం పర్చూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆమంచి మాట్లాడుతూ రూ.13.41 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు 378 కి పైగా కీలక ఒప్పందాలు చేసుకోవటం జరిగిందన్నారు. టీడీపీ నేతలు మాత్రంపచ్చ మీడియాను అడ్డుపెట్టుకొని దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక దిగ్గజాలైన ముఖేష్‌అంబాని, కేఎం బిర్లా, నవీన్ జిందాల్, సంజీవ్ బజాజ్ వంటి వారు హాజరై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావటం శుభపరిణామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జెడ్పీవైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీలు, మేకా అనందకుమారి, నీరుకట్టు వాసుబాబు, జెడ్పీటీసీ యార్లగడ్డ రజనీ, మండల కన్వీనర్లు యార్లగడ్డ పాపారవు, బండారు ప్రభాకర్‌రావు, కఠారి అప్పారావు, పఠాన్ కాలేషావలి, మైనార్టీసెల్ కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.